మోసం చేసి

ప్రేమించి

పెళ్ళి చేసుకున్న అతను

ఎలా మోసపోయాడు?




ఆశ

జీవితంలో నేను అతి ముఖ్యమైనదిగా భావించేది, ఆహ్వానించేది విషాదం. నాకు నా జీవితం మొదటి నుండి చాలా విషాదాంతంగా ముగుస్తుందని అనిపిస్తుండేది. దీనికి కారణం ఈ బ్రతుకంటే విసిగి పోవడం ఏమో? నేను అన్నిటితో వోడిపోయాను. ఆఖరికి చచ్చిపోవాలని ఆత్మహత్యలో కూడా...

పట్నంలో చదువు ముగిసింది. నెంబరు పేపర్లో చూసుకొని "హమ్మయ్య!" అనుకుని యింటి వోనరు శేషయ్యగారితో ఈ మాటే అన్నాను. ఆయన చాలా సంతోష పడ్డాడు.


"ఏంటో నాయనా! యిన్నాళ్ళూ చేయి కాల్చుకున్నందుకు ఫలితం దక్కింది—" అన్నమాట అన్నాడు.

అతని కూతురు ఆశ తనే ప్రత్యేకంగా కాఫీ కలిపి అందించింది. నావైపు అదో మాదిరిగా చూసింది. అందులో అర్థం నేను కనిపెట్టకపోలేదు— "ఈ రోజు పూర్తిగా నాతో గడపగూడదూ" అని భావం.

నేను కూడా యిక ఊరు వెళ్ళిపోతున్నాను తొందరలో. ఆమెతో ఒక్కరోజు అయినా ఖుషీగా గడపాలి అనుకుంటూ కాఫీ చప్పరించసాగాను.

"యిక ముందు ఏంచేస్తావోయ్?" అంటూ అడిగాడు శేషయ్య. అతనితో మొదటి నుండి మాట్లాడాలంటే నాకు విసుగే. అతని మాటలు ముఖ్యంగా నాతో మాటవరుసకు మాట్లాడినట్లుంటాయి.

"ఏంటో అంతా మా అమ్మ యిష్టం!" అన్నాను.



"అదృష్టవంతుడివోయి. యింత చదువు చదివికూడా యింకా తల్లితండ్రుల యిష్టాల ప్రకారం నడచుకుంటున్నావంటే నిన్ను అభినందించ కుండా ఉండలేను..."

ఈ కాలంలో మెట్రిక్యులేషన్ యింత చదువు అంటూ మాట్లాడే వాడ్ని చూస్తే మొదటి నుండీ అసహ్యం. అతని మనస్సులో ఒకటి, పైమాట ఒకటి.

వాడు వొట్టి పాపి. నరకంలో బ్రతుకుతున్నా స్వర్గంలో ఉన్నానని భావిస్తాడు. అందుకే వాడంటే మంట.

నేను ఉన్న ఈ రెండేళ్ళలో నా కుర్చీ ఒకటి విరగ గొట్టేసాడు, అప్పుడప్పుడు నా లుంగీలు అరువు తీసుకునేవాడు. చెప్పకుంటే సిగ్గు— డ్రాయర్లూ బనీన్లూ దొంగిలించేసేవాడు.

అయిదు పైసలు, పావలా కాసూ కనపడాలే కాని బ్రతకనీయడు అంత దరిద్రుడు శేషయ్య.

కాఫీ కప్పు యింకా వేడిగా చేతికి తగులుతూనే ఉంది. "అదేనోయ్! మీ వాళ్ళకు ఈ శుభవార్త రాయవూ?" అన్నాడు వినయంతో.

వీడికెందుకో? నేను మా వాళ్ళకు రాస్తే ఏం? రాయకపోతే ఏం? తగుదునమ్మా... అంటూ ప్రతిదాంట్లో ప్రవేశిస్తాడు. వాడు మాట్లాడుతుంటే ఏదో తంత్రం పన్నినట్టుంటుంది. అందుకే వాడూ వాడి నక్కజిత్తులూ అంటే నాకు చీదర. రోజూ పొద్దున్నే మరే పనీ లేనట్టు ఈ దరిద్రుణ్ణి ముందర వేసుకొని కూర్చుండటం అంటే నాకు అసహ్యం. అందుకే "స్నానానికి వెళ్తాను!" అంటూ లేచాను.

శేషయ్య నా గదిలోంచే "అమ్మాయ్! అబ్బాయి పాసయిన శుభ సందర్భంలో ఈ రోజు మనింటిలోనే భోజనం!"

"వోరి భ్రష్టుడా! నీవు వచ్చి మంచి నీళ్ళు కూడా పోసే రకం కాదు. భోజనం పెడుతున్నావంటే దీనికి పదింతలు ఎక్కడ లాగుతావో అనుకుంటూ "వొద్దండీ" అన్నాను మొహమాట పడుతున్నవాడిలా— వీడిమెతుకులు గొంతుక కూడా దిగుతాయా! అనుకుంటూ.

"అబ్బే అలా అంటే ఎలానోయ్? నీ సంతోషం మాదికాదూ! ఇంత శుభదినం కూడా చేతులు కాల్చుకుంటావా?" అంటూ "అమ్మాయ్! ఆ సంచీ యిలా పట్రా. నేను బజారుకు వెళ్ళి వస్తాను" అంటూ ఆమె అటు వెళ్ళగానే "బాబూ ఒక రెండు రూపాయలు ఉంటే అప్పీయి తిరిగి రాత్రికల్లా యిచ్చేస్తాను!" అంటూ చేబదులు అడిగాడు.

"వీడు అప్పు అంటూ దానం పుచ్చుకుంటాడే" అనుకుంటూ ప్రొద్దున్నే రెండు రూపాయలు క్షవరం చేస్తున్నవీడు, శాపగ్రస్తుడుగా మనిషై ఈ భూమ్మీదపడ్డ శనా అని తిట్టుకుంటూ అతనిచేతిలో పెట్టాను వీడు కదిలితే చాలు నా ముందర నుంచి అని విసిగిపోతూ.

శేషయ్య వెళ్ళింతరువాత గది సర్దుకుంటున్నాను— బట్టలు అన్నీ ట్రంక్‌లో పెట్టుకుంటూ—

"నేను సహాయం చేద్దునా" అంటూ వచ్చింది ఆశ.

ఆశ ఈ మధ్య మరీ చనువుగా ఉంటూంది. ముఖ్యంగా నెలపై నుంచి,

రోజూ కనీసం దూరం నించి అయినా వొకసారి చూడకపోతే ఎలానో అనిపిస్తూంది నాకు.

వద్దు అని చెప్పేకొద్దీ మరీ దగ్గరగా వచ్చి చేతులకు చేతులు భుజానికి భుజం తగిలిస్తూ నా ట్రంకు సర్దడానికి సహాయపడసాగింది.

నాకు ప్రపంచంలో అన్నిటికంటే ప్రాణం నా పర్సు. అదేగాని పోతే అప్పు అడిగేందుకు నాకు అంతగా పరిచయస్తులు లేరు. అందుకే ట్రంకులోని పర్సు ఆశ సర్దుతున్నపుడు కనిపించకుండా బట్టలులోన దాచేసేను.

కానీ ఆశ అసాధ్యురాలు. చూపుల్తోనే మనిషిని కాజేసేరకం. పర్సుకూడా ఆమె చూపునుంచి తప్పించుకోలేకపోయింది.

అభిమానాన్నంతా వొలకబోస్తూ "మరి రాజూ! నీవు పాసయావుకదా నాకు ఏం ప్రజంట్ చేస్తావ్?" అంది.

యిది మరీ విడ్డూరం అనిపించింది. నేను పాస్ అయితే దీనికి ప్రజంట్ చేయడం ఏంటి? అదే నాకియ్యాలికాని అనుకుంటూ నేను పాస్కావడం దీని సామర్ధ్యమేనేమో అనుకుంటూ "సరే" అన్నాను.

"మరి అలా బయటకు వెళ్దాంరా షాపింగుకి" అంది.

నేను యింతవరకు ఏ ఆడపిల్లతోనూ కలిసి వెళ్ళలేదు. నాకు చాలా సంతోషం అనిపించింది ఆశతో అలా బయటికి వెళ్దాం అంటే.

"సరే! సాయంత్రం" అన్నాను.

"నువ్వు చాలా మంచి వాడివి" అంటూ బుగ్గనులిపి వెళ్ళిపోయింది.


దీనిలో బలే సరసం ఉందే అని అనుకుంటూ బట్టలు సర్దుకోసాగాను.

నాకు యింట్లో ఉన్నవి రెండు విరిగి పోయిన కుర్చీలు. అరడజను చిరిగి పోయిన లుంగీలూ. రెండు పాత సూట్‌కేసులూ. వొక నులక మంచం. వొక రంగువెలసిన హరికేన్ లాంతరు. గోడకు వేలాడే నెహ్రూ ఫోటో. ఇదీ నా ఆస్తి.

నా తాత ఆస్థిపరుడుకాని, మరీ పిసినారి. అతను బ్రతికి ఉన్నన్నాళ్ళు గోచీ తప్పితే యింకేం కట్టుకోనీయడు. అందుకే చేతికి బొటాబొటీ తప్పితే కానీ ఎక్కువరాదు. నా మైనారిటీ తీరేందుకు యింకో సంవత్సరం ఉంది. మళ్ళీ సంవత్సరం కారు, సూటూ, బూటూ, పెద్దబంగ్లా — ఎంత హోదా!

శేషయ్యంటే నాకు వొళ్ళుమండినా అప్పుడప్పుడూ ఈ మాటలు అతని ముందు అనేవాడిని ఉండబట్టలేక.

ఆశ చాలా అందంగా ఉంటుంది. ఉల్లిపొరలాంటి బట్టలతో నాజూకుగా నడుస్తూంటే మరీ సన్నగా ఉంటుందేమో ఆ గాలి ఎక్కువ వీచినప్పుడు అది నా వొళ్ళో వ



**లేటు**

"రోజూ ఆఫీసుకి లేటుగా రావడం ఏం బాలేదమ్మాయ్. నిన్న మీ ఆయనతో దెబ్బలాడి నందుకు ఆలస్యమ యిందన్నావ్.. ఈరోజు ఏ వొచ్చిందటా!" చిరాకు పడ్డాడు ఆఫీసరు లేటుగా వచ్చిన సరళపై.

"ఆయన్ని హాస్పటల్‌లో చేర్పించి వస్తున్నా సార్" తాపీగా చెప్పింది సరళ

—డి.సీతాదేవి (తెనాలి)

చ్చి పడాలి అని దాని ప్రక్కనే వేచి ఉండేవాడ్ని.

మధ్యాహ్నం భోజనాలప్పుడు చాలా హంగామా చేశాడు శేషయ్య. ట్రంకు పెట్టెలోంచి వెండి పళ్ళెం తీసాడు. వెండి చెంబు తళతళ లాడుతూంది. నేను ఉన్న రెండేళ్ళలోనూ అదే మొదటిసారి చూడడం వాటిని.

ఎంతో ఆప్యాయంతో "యింకా తిను — యింకా తిను!" అంటూ వడ్డించి మరీ తినిపిస్తున్నాడు. ఆశ చాలా అధికారం చెలాయిస్తూ మాట్లాడుతూంది. "అయితే అబ్బాయ్! మీ తాతకు ఆస్థి ఎంతుంది?" అంటూ ప్రశ్నించాడు. "బాగానే ఉందండి. నికరంగా సాలుకు పదివేలపైనే వస్తుంది. భూముల మీదనుంచి. అదీగాకుండా యింటి అద్దెల మీద వొక అయిదువేల దాకా వస్తాయి" అన్నాను.

"ఎంత అయినా అదృష్టవంతుడివోయ్, యిటు చూస్తే చదువూ అటు చూస్తే ఆస్తీ అన్నీ ఉన్నాయి నీకు."

ఆశ పులుసు వడ్డించింది. మరీ కమ్మగా ఉంది. ఘుమఘుమలాడుతూన్న అసలు రకం వంటతిని — రెండేళ్ళయిందేమో ఆకలితో అన్నీ ఖాళీ చేయసాగాను. శేషయ్య గర్వపడ్డాడంటే అతిశయోక్తిలేదు. ఇంత బాగా కూతురు వంటచేస్తే ఏ తండ్రి గర్వపడకుండా ఉంటాడు.

అదీ కాకుండా ఆశ డ్రస్ చేసుకొని నిలబడాలేకాని అపరంజిబొమ్మే. విశాలమయిన ఈ యింటికి వొకర్తే వారసురాలు.

వీడి పిసినారి తనం చూస్తుంటే బ్యాంకులో డబ్బు కూడబెడుతూనే ఉండాలి.

అయిదు వేళ్ళకు ఉంగరాలు పెట్టుకొని వడ్డన చేస్తూందేమో చేతివేళ్ళు తళుక్కుమంటున్నాయి.

వడ్డనకు వంగున్నప్పుడు మెడలోని వజ్రాలహారం కళ్ళలో ప్రకాశిస్తూంది. ఆశ యింత డబ్బుగలదని ఈ రోజు వరకూ తనకు తెలియదు. ఈ ఆలోచనతో మజ్జిగదాకా వచ్చేసాను.

శేషయ్య మాత్రం కొంచెమే తిన్నాడు. "తినండీ!" అంటే "నాకు అరగదు బాబూ! అయినా రోజూకంటే ఈ రోజు ఎక్కువే తిన్నాననుకో!" అన్నాడు.

"మీ ఆశ వంట బాగా చేస్తుందండీ!"

"అవును నాయనా! వంటావార్పు చదువూ నేర్పించకపోతే ఆడపిల్లలకు ఎలా చెప్పు? అయినా నాకు మాత్రం పది నుంచి లేరుగా మా ఆశవొకర్తే. నేను కడుపు కట్టుకొని అయినా దానికి అన్నీ చెప్పించాను. ఏదో యింత డబ్బూ చదువూ ఉన్న వాడి చేతిలో దాన్ని పెడితే ఈ జీవితానికి చాలు" అంటూ కళ్ళు వత్తుకున్నాడు.

నాకు మొదటిసారిగా హృదయం ద్రవించింది. 'పాపం ఎంత దుఃఖం కడుపులో దాచుకున్నాడు. ఇతన్ని నేను ఏమేమో అన్నాను' అనుకుంటూ ఆశ ముఖంలోకి చూశాను.

సిగ్గుతో తల దించుకుంది.

సాయంత్రం ఆశను షాపింగుకు తీసుకు వెళ్తున్నాను. నల్లగా, బొద్దుగా ఉన్న నన్ను ఎవ్వరూ పదిహేడేళ్ళవాడు అనుకోరు. ముప్పయిఏళ్ళు పైబడ్డాయనే అనుకుంటారు. ఏంచేయాలి అది నా ఖర్మ. యిలాంటి

కబుర్లు ఆశకు చెప్తున్నాను.

"ఎవడన్నాడేంటి నీకు ముప్పై ఏళ్లొం టాయని? వాడిని చూపెట్టు నాలిక చీలేస్తాను" అంటూ చండికలా లేచింది ఆశ.

నన్ను పెద్ద వయస్సువాడని అందరూ అంటే ఆశకు అంత రోషం ఎందుకో ఈ మాటే పదే పదే అనుకుంటూ నడుస్తున్నాను.

ఆశ నడుం ఊపుతూ వయ్యారంగా నా ప్రక్కనడుస్తూంటే అందరి కళ్ళూ మా యిద్దరిపైనే. వాళ్ళు ఏమనుకుంటున్నారో వాళ్ళ మనస్సులో అని తెలుసు కోవాలని పించింది.

అయినా దారినవెళ్ళే వాడ్ని ఆపి "మా యిద్దరి గురించీ నీవేం అనుకుంటున్నావు?" అని అడిగితే బాగుంటుందా? అందుకే నా ఆలోచనల కుతూహలాన్ని అణచుకుంటూ నడుస్తున్నాను.

అలా షాపులవైపు దారి తీయకుండా నేను గార్డెను వైపు మళ్ళించాను నడకని. ఆమె అంది "షాపులన్నీ అక్కడ ఉంటే ఊరికి దూరంగా యిలా నడుస్తున్నావు ఏంటీ?" అంది.

"నీతో కొన్ని సంగతులు మాట్లాడాలి ఆశా. అలా కూర్చుందాం." అన్నాను. "సరే" అంటూ గుంభనంగా ఉండిపోయింది.

పచ్చనిమెత్తని గడ్డిలో కూర్చున్న తర్వాత ఆశచేతిని చేతిలోకి తీసుకుంటూ "ఆశా! నన్ను క్షమించు" అన్నాను.

"ఏంటి రాజూ?" అంది.

"నా దగ్గర నీకు ప్రజెంటు కొని యిచ్చేందుకు డబ్బులేదు. మాతాత మహా కర్కోటకుడు వాడు నా మైనారిటీ తీరిందాక వాడిని ఏమీ చేయలేను. నువ్వు అడగగానే నేను కాదనలేక పోయాను. కాని నా దగ్గర డబ్బు లేదు ఆశా!" అన్నాను బాధతో.

"రాజూ! ఈ మాత్రం దానికే యింత బాధపడి పోతే ఎలా చెప్పు. అయినా ఈ మాట చెప్పి నా మనస్సును ఎంత సంతోష పెట్టావో నీకేం తెలుసు? నీకు నా మీద



తలసరి ఆదాయం.

కాలం ముందుకు పరుగెడ్తోంది? ఈ తరానికి చెందిన వాళ్ళతో.. పాతతరాలు వారు అంటూ ఉంటారు "మా కాలంలో అయితే.. ఇలాటి బాధలు ఉండేవా! రోజులు ఎంతో సంతోషంగా గడిచిపోయేవి. ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులూ ఉండేవికావు? ఎంతజీతం వచ్చినా హాయిగా కాలం వెళ్ళ బుచ్చ గల్గెవాళ్ళం? అని? అయితే.. 1960వ సంవత్సరానికీ, 1980వ సంవత్సరానికీ తలసరి ఆదాయం విషయంలో చాలా తేడా వుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ సేకరించిన సమాచారాన్ని బట్టి ఈ ఇరవై సంవత్సరాలలో.. ప్రపంచంలోని ప్రజల తలసరి ఆదాయంలో సగటున అరవై అయిదు శాతం పెరుగుదల ఉందట? కాని..నిత్యావసర వస్తువుల ధరలు అయిదారొందల శాతం పెరిగాయి. దీనికంతటికీ కారణం పెరుగుతున్న జనాభాయే? అందుకే ఇద్దరూ..లేక ముగురు చాలంటోంది మన ప్రభుత్వం?

—జూపిటర్.

ఉండే అభిమానాన్ని ఎంత గొప్పగా చూపించావు!'' అంది సంతోషంతో.

ఆమె చేతుల్ని చేతిలోకి తీసుకున్నాను. దీపం వెలుతురులో ఆమె ఉంగరాల రాళ్ళు మెరిసిపోతున్నాయి.

ఆమె చేతుల్ని ముద్దు పెట్టుకుంటూ, "నీవు ఎంత ఉదారంగా వుండగలవు— నేనెంత అదృష్టవంతుణ్ణి'' అనే నా భావాల్ని నా కళ్ళలోనే చూపించేను.

ఆశ మురిసి పోయింది.

"రాజూ నేనంటే నీకు అంత యిష్ట మా?'' అంది సంతోషంతో.

"నా మనస్సులోని ప్రేమను నీకు ఎలా ఎరుకపరచాలో నాకు అర్థం కావటంలేదు. ఎన్నో రాత్రులు. ఆశ నాదైతే నేను ఎంతో అదృష్టవంతుణ్ణి అని ఆలోచించుకొనేవాడిని. ఈ రోజుకునా ఆ అదృష్టం నెరవేరింది." అంటూ ఆశను రెండు చేతులతో దగ్గరకు లాక్కున్నాను.

"ఇక్కడ వొద్దు రాజు" అంటూ దూరం జరిగింది.

ఆరోజు నేను ఎంత సంతోషం పొందానో నేను వర్ణించలేను. నా గురించి ఆలోచించే వొకర్తె ఉంది అన్న ధైర్యం నన్ను పదింతలుమనస్సును గట్టి పరచింది. అందం డబ్బూ ఉన్న కన్య మనస్సులో స్థానం వేసుకున్నాను.

శేషయ్యంటే నేను అసహ్యపడ్డ మాట వాస్తవమే. వాడి ముఖం చూస్తే ఏదో చండాలుడులా కనపడ్తాడు. అప్పుడప్పుడు ఆలోచించేవాడ్ని— ఈ బ్రాహ్మడు యింత అందమైన కూతుర్ని ఎలా కన్నాడా అని.

వాడి మాటలు— వాడి అతివినయాలు చూస్తే కంపరం పుడుతుంది. అప్పటికప్పుడే గొంతుపిసికి నలిపివేయాలనిపిస్తుంది.

ఈ జుగుప్స అంతా నశించింది. ఆశ నన్ను ప్రేమిస్తుంది అని తెలిసినప్పుడే

ఆ రాత్రి భోజనాల తర్వాత మంచం మీద కూర్చున్నాను.

శేషయ్య క్రింద కూర్చుని "బాబూ! యిన్నాళ్ళూ నా మనస్సులోని విషయం నీతో చెప్పలేదు. నిన్ను చూసినప్పటినుండ నాకు అనిపించింది మా అమ్మాయికి అన్ని విధాలా తగిన వరుడివి నీవని."

"నాకు ఈ ఇల్లూ, అమ్మాయి ఒంటి మీద బంగారం ఒక పదివేలూ— యివేనేను ఈ చిన్న జీవితంలో సంపాయించుకున్నవి. నా తర్వాత అదే వారసురాలు. రెండేళ్ళ నుంచీ అమ్మాయిని నీవు బాగా ఎరుగుదువు. వంటా పనీ పాటా అందం వీటన్నిటినీ నీవే పరీక్షించావు. కాదని ఈ ముసలాడి గుండె బ్రద్దలు చేయకు బాబూ!'' అన్నాడు దీనంగా.

నేను ఆలోచించాను. ఈ రెండేళ్ళలో నేను ఆశను చూసింది ఏ మూడు నాలుగుసార్లో అయినా ఎటువంటి లోపాలు కనపడలేదు. మరీ నిరాధారం కాకుండా నలభైవేల ఆస్థి పైచిలుకుతో వస్తూంది.

తాతయ్యతో చెబుదామను కుంటే అతను "నీవు యింకా మైనరువు. అప్పుడే పెళ్ళిఎందుకురా? చదువుకో అని పట్నం పంపిస్తే యిదా నిర్వాకం చేసింది'' అంటూ కర్ర విరుచుకుంటాడు.

తను ఆశను ప్రేమించాడు. వొదులుకోలేదు తాతకాదు ఎవరు అడ్డువచ్చినా ఫర్వాలేదు. అనుకుంటూ "సరే'' అన్నాను.

శేషయ్యకూడా అదే ఆలోచిస్తున్నాడు. అన్నీ వున్న సంబంధం తన ఆశకు యింత కంటే మంచి సంబంధమే రావచ్చు గట్టిగా ప్రయత్నిస్తే. కానీ తనకా వోపికలేదు. పెద్దవాడు అయిపోతున్నాడు. కాని రోజు తాత మైనరు పెళ్ళికి వొప్పుకుంటాడా ఈ సంగతి తెలిస్తే కాదూ కూడదూ అంటే కష్టం, సరే అంటే ఏ పేచీలేదు.

కానీ సాలీనా యిరవై వేలదాకా ఆదాయం ఉన్నవాడు తన అంతస్తుకి పెద్ద సంబంధాన్నే కోరతాడు కానీ, తనలాంటి చిన్నవారికి తావిస్తాడా. యిదంతా బాగా ఆలోచించి శేషయ్య సౌమ్యంగా నామీదే భారం ఉంచి నట్టు మరి మీ తాతకు ఉత్తరం రాయాలి కదోయ్. మీ తాతకూడా చూసి ఊ.. అనాలికాని యిక ముహూర్తాలే తరువాయి అన్నాడు.


నేనుఅతికష్టం మీద వొప్పించాను శేషయ్యని తాతకి తెలియనీయకూడదని. "మరి కనీసం అమ్మకైనా తెలియ పరచాలి కదోయ్ అన్నాడు." "అమ్మ మేనరికం అంటూ తమ్ముడి కూతుర్ని చేసుకో అంటూ చిన్నప్పటినుండీ వొకటే పోరండీ. ఆ పిల్ల చిన్న ఆంబోతులా ఉంటుంది. ఆశను చూసిం తరువాత మరే పిల్లనీ చేసుకోవాలని పించటం లేదు" అన్నాను.

"అదంతా నా అదృష్టం" అంటూ నవ్వాడు.

ఆ నవ్వే నేను శేషయ్యలో మరీ భయపడేది. అది తడిగుడ్డతో గొంతుక కోస్తున్నట్టుంటుంది. యింత సంతోషంలో వొళ్ళు గగుర్పొడిచింది. అందుకేముఖం ప్రక్కకు త్రిప్పేసుకున్నాను.

పెళ్ళి సన్నాహాలన్నీ క్షణంలో జరిగి పోయాయి.

మర్నాడే ఊరవతల చిన్న గుళ్ళో నలుగురు పెద్దల సమక్షంలో తాళికట్టాను ఆశమెడలో.



ఆశనాదయింది. కలలు నిజం అయా యి.

మైనారిటీ తీరేదాక ఈ విషయం గుప్తంగా ఉంచమని చెప్పి నేను అవసరం అయితే ఉత్తరం రాయమంటూ ఎడ్రస్ యిచ్చి వెళ్ళిపోయాను మా ఊరికి మా దూరపు బంధువుకి జబ్బుగా ఉందని తెలిసి.

* * *

ఆ రోజు సాయంత్రం తోటలో చెట్లకు నీళ్ళు పోస్తున్నాను వొక్కడినే. యింటిలో అందరూ పనిలో ఉన్నారు. గేటు దగ్గర శబ్దం అయితే తల త్రిప్పాను. ఆశ నా అదృష్టం నన్ను వెతుక్కుంటూ వచ్చింది. ఆమె ప్రక్కన శేషయ్య.

"రాజూ...!" అంటూ పరిగెత్తు కుంటూ వచ్చి నాకు అతుక్కు పోయింది.

"ఎవర్రా...?!" అంటూ దివాన్‌గారు అప్పుడే మెట్లు దిగుతున్నారు.

నేను ఏం చెప్పాలో తోచక అలానే నిలబడిపోయాను.

"ఓ... మీరు రాజు తాతగారా! నేను రాజు మావగారిని" అంటూ ఆలింగనం చేసుకో బోయాడు శేషయ్య.

"ఎవడ్రా నువ్వు? దూరంగా ఉండు" అంటూ వాకింగ్ స్టిక్‌తో దూరం తోసారు దివాన్

"మీరు రాజు తాతగారు అనుకున్నాను, క్షమించండి" అంటూ నావైపు తిరిగి "రాజూ! మీ తాత ఏరోయ్. ఈ తోట చాలా బాగుందోయ్. అయినా యింటిలో యింతమంది పనివాళ్ళను పెట్టుకొని ఏమి టోయ్ నీళ్ళు పోయడం" అంటూ పచార్లు చేస్తున్నాడు శేషయ్య.

"రాజా! వీళ్ళంతా ఎవర్రా? తోట అంటాడు, తాత అంటాడు— వీనికి తలచెడలేదు కదా?!" అన్నాడు దివాన్.

నేను నసగబోయాను.

"మర్యాదగ మాటలు రానీయ్. తల చెడడం అని మళ్ళీ అన్నావా జాగ్రత్త... అయినా మైనారిటీ తీరని కుర్రాడితో పెద్దాళ్ళపని చేయించుకుంటున్నావు."

"రాజుకి మైనారిటీ తీరక పోవడం ఏంటి?! వాడికి ముప్పై ఏళ్ళయితే..." అంటూ ఆశ్చర్య పోతున్నారు దివాన్.

"అయితే వీడికి ముప్పై ఏళ్ళా!!? మరి వీడి పొలాలూ— యిళ్ళూ— అవన్నీ..." అంటూ కోపాన్ని అదుపులో ఉంచుకు నేందుకు ప్రయత్నిస్తున్నాడు శేషయ్య.

"వాడికి పొలాలు ఏంటి మా తోట మాలి అయితే. పదేళ్ళ నుండే పని చేస్తున్నాడు యిక్కడ. రెండేళ్ళు వాడికి యిది నచ్చ లేదేమో. ఏదో హోటల్లో క్లీనర్‌గా పనిచేసి వాడి బామ్మకు సుస్తీచేస్తే తిరిగి యిక్కడికి వచ్చాడు. ఏదో నాలుగు రాళ్ళు కిడతాయిగదా అని ఉన్నన్నాళ్ళు యిక్కడే ఉంచుకునేందుకు ఒప్పుకున్నాను" అన్నారు దివాన్.

శేషయ్య మండిపోతూ "ఛీ... పొదు ముండా... నీచావు నీవుచావు... నాదారి నేను చూసు కుంటాను" అంటూ ఆమె చేయి పట్టుకుని విసురుగా నా మీదకు విసిరాడు. గడ్డిలో నీళ్ళు బాగా జమ అయాయేమో అప్పటివరకూ... ధడేల్‌మని నీళ్ళలో పడ బోయింది. గట్టిగా పట్టుకున్నాను క్రింద

పడకుండా.

"ఆశా! మీ నాన్న అలా వెళ్ళిపోతున్నాడే" అన్నాను చాలా బాధపడుతూ.

"ఛీ... వాడిమాట ఎత్తకండి. మా నాన్న కాదు వాడు... వాడొక నాటకాల రాయుడు. నీకు మంచి సంబంధం చూసి చేస్తాను అంటూ మూడేళ్ళనించీ చేరదీశాడు. నాకు గొప్ప సంబంధంచేస్తే — వాడు తేరగా కూర్చొని తినొచ్చని. యిప్పుడు వాడి ఆలోచనలన్నీ తారుమారు అయేటప్పటికి వాడి దారి వాడు చూసుకున్నాడు."

"అయితే యిల్లూ, నగలూ, డబ్బె అంతా...?"

"ఆ యిల్లు అద్దె యిల్లు. దాన్ని మేం అద్దెకు తీసుకుంటే మానుండి మీరు అద్దెకు తీసుకున్నారు. నానగలు అన్నీ గిల్టువి. ఊరంతా అప్పులే. అందుకే రాత్రిరాత్రి ఊరు నుంచి పారాపోయాం" అంది.

నా స్వర్గం కూలిపోతున్నట్టనిపించింది. నాకు తల్లీ తండ్రీ ఆస్థీలేకే దీని నుండీ అవన్నీ సంపాయించుకోవాలని యింత నాట కం ఆడాను. నేను మోసపోయాను. అని తెలియగానే అసహ్యంతో "ఛీ... ద్రోహి..." అంటూ ఆశను తడిచేతితో కొట్టాను చెంపమీద.

గులాబీ రంగుతో మేకప్ చేసుకుందేమో అది చెరిగిపోయింది చేతి గట్టితనానికి. తడికే నల్లని నాలుగువేళ్ళ చర్మం బయలుపడింది.

ఆస్థిలేకపోయినా ఆశకు కనీసం రంగు అయినా లేదన్న మాట అవమానంతో "బయటికి పో..." అన్నాను.

ఇదంతా వింటున్న దివాన్ "అరేయ్! దాన్ని యిప్పుడు పొమ్మంటే ఎక్కడికి పోతుందిరా. నీతోనే ఏదో చిన్న ఉద్యోగం యిక్కడ చేసుకోనియ్యి" అంటూ—

"అమ్మాయ్! నీకు ఏపని బాగా చాతనవుతుంది" అన్నారు దివాన్.

పని అనగానే అంతకోపంలో నామనస్సు ఆశ వంట జ్ఞాపకం వచ్చింది. "వంట ఫస్టుగా చేస్తుంది బాబు" అన్నాను.

"నాకు వంటరాదండీ" అంది ఆశ ఏడుస్తూ.

"మరి ఆ రోజు అంతబాగా ఎవరు చేశారు?" అన్నాను తెలివి తప్పుతున్నట్టు.

"హోటలు నుండీ తెప్పించాడు వాడు" అంది ఏడుస్తూ.

"..ముండా" అంటూ చేతిలో ఉన్న పైపుతో ఒక్కటి వేశాను.

"అమ్మ బాబోయ్" అంటూ లేవబోయింది.

దివాన్‌గారుగాని లేకపోతేనా ఆ క్షణంలో కొట్టికొట్టి చంపేసేనాడ్ని.

"నువ్వు లోపలికి పో..." ఏదో పనిలోకి ప్రవేశపెడ్తానురా! అంటూ లేవనెత్తారు దాన్ని.

అది కుంటు కుంటూ నడవ సాగింది యింటివైపు. అప్పుడు తెలిసింది నాకు దానికి సొట్టకూడా ఉందని.

ఈ సొట్టదాంతో ఎలా సంసారం చేయాలిరా అంటూ ఏడ్చి ఏడ్చి నాకన్నీళ్ళతో తోటంతా తడిసిపోయింది.

*